**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : జనవరి 7, 2017.

## ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

గత అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సిపియం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

పవన్ కళ్యాణ్ పర్యటనతో చర్చనీయాంశమైన ఈ సమస్యపై కారణాలు తెలుసుకునేందుకు కమిటీ వేస్తామని, మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని, పెన్షన్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనలు చేశారు.

ఏ మాత్రం తాత్సారం చేయకుండా కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారానికి ఈ క్రింది చర్యలు సత్వరమే చేపట్టాలని సిపియం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

(1) వ్యాధికి కారణాలను, పరిష్కారాన్ని కనుగొనే వరకూ పరిశోధన కొనసాగించేలా శ్రీకాకుళంలో ఒక ప్రాంతీయ రిసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. అవసరమైన అంతర్జాతీయ సహకారం తీసుకోవాలి. నిధులను ప్రత్యేకంగా సమకూర్చాలి.

(2) నిర్దిష్ట కాల పరిమితిలో పరిశోధన పూర్తిచేయాలి.

(3) ఉద్దానం పరిధిలోగల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డయాలసిస్ సెంటర్లు తక్షణమే ఏర్పాటు చేయాలి.

(4) శ్రీకాకుళంలోగల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నెఫ్రాలజిస్ట్ ఖాళీని తక్షణమే భర్తీ చేసి స్పెషలిస్టు డాక్టర్‌ని అందుబాటులోకి తేవాలి.

(5) వ్యాధి గ్రస్థులు పనిజేయలేరుగనక వారికి పెన్షన్‌తో సరిపెట్టకుండా ఉచితంగా మందులతోపాటు పూర్తిస్థాయి ఆర్థిక సహకారం అందించాలి.

(6) ప్రభుత్వం మంచినీటిని ఉచితంగా నిర్దిష్ట కాల పరిమితిలో అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

గతంలో మాదిరి నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ సమస్య పరిష్కారానికి కృషిజేయాలని సిపియం రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి